క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

దామరగిద్ద: మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ నర్సప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభించే సర్వసభ్య సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరవుతుందన్నారు. ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. సబంధిత అన్నిశాఖల అధికారులు తమ అభివృద్ధి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

శ్రీరాముడి అక్షతల ఊరేగింపు



నర్వ: అయోధ్య శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్టు వారు అందించిన శ్రీరాముడి అక్షతల ఊరేగింపు రాంపూరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయం నుంచి అక్షతల ప్రత్యేక భజనలతో భక్తులు ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 1 నుంచి జనజాగరణ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ అక్షతలు చేరవేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుచరిత రాజశేఖర్‌రెడ్డి, ఆలయ అర్చకులు నాగస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీచెన్న కేశవ స్వామి ఉత్సవాలు



మరికల్: మండలంలోని ఎలిగండ్లలో గ్రామస్తులు శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే మండలంలోని మాధవరం సమీపంలో కొలువుదిరిన ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

కోస్గి: ఎస్‌వీఎస్ మెడికల్ కళాశాల అండ్ ఆస్పత్రివారి సహకారంతో శ్రీసాయి ఐ క్లినిక్ ఆధ్వర్యంలో గురువారం ఉచితమెగా వైద్యచికిత్స శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు కంటివైద్యులు రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ ఎదురుగా మురళీకృష్ణ హోటల్ పక్కన ఉన్న శ్రీసాయి ఐ క్లినిక్‌లో నిర్వహించే శిబిరంలో అన్నిరకాల రోగులకు పరీక్షలుచేసి ఉచిత మందులు ఇస్తారని, కంటిపరీక్షలు సైతం నిర్వహిస్తామన్నారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9908880794 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట రూరల్: జిల్లా కోర్టులో ఈ నెల 30న నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ రవిబాబు కోరారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ. రాజీతోనే చాలా సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందించాలన్నారు. వివిధ రకాలైన కేసులకు సంబంధించి పోలీసులతో చర్చించా రు. సర్కిల్‌లోని అన్ని పీఎస్‌లలో మూడు వేల కేసులను టార్గెట్‌గా నిర్ణయించుకున్నారు. కోవిడ్ సమయంలో నమోదైన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు.

నియోజకవర్గాన్ని యథావిధిగా ఉంచాలి

నారాయణపేట రూరల్: కొడంగల్ నియోజకవర్గాన్ని నారాయణపేట జిల్లాలో కొనసాగించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్‌యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా జిల్లాల విభజన చేపట్టిందని, సగం మండలాలు వికారాబాద్‌లో, మండలాలు నారాయణపేటలో ఉండటం ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. అవసరమైతే కోస్గి, కొడంగల్‌లలో రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్నారు.

ఏబీవీపీ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

అమరచింత: ఏబీవీపీ పట్టణ నూతన కన్వీనర్‌గా రాజేష్‌ను ఎన్నుకున్నట్లు మండల కన్వీనర్ అఖిల్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాఠశాల ఆవరణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏబీవీపీ పట్టణ సెక్రెటరీగా బోర్ల భరత్, ఉపాధ్యక్షుడిగా తిరుమలేష్, కార్తీక్, జాయింట్ సెక్రెటరీలుగా లోకేష్, భరత్, కార్యవర్గ సభ్యులుగా అఖిల్, మహేష్, ఉదయ్, నారాయణలను నియమించారు.

రోడ్ల దశ తిరిగేనా?

- ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



ఏర్గాట్‌పల్లికి మెటల్‌రోడ్డు ఇలా



జీర్ణహల్లి గ్రామానికి రోడ్డు ఇలా

ఊట్కూర్: మండల కేంద్రానికి సమీపమైన గ్రామానికి రోడ్డుసౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపొర్ల గ్రామ పంచాయతీలో జీర్ణహల్లి, ఆమ్లెట్ గ్రామం. మండల కేంద్రానికి 6 కి.మీల దూరంలో ఉంది. గ్రామానికి సరియైన రోడ్డుసౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుంచి మొగ్దుంపూర్ బీటీరోడ్డు వరకు 2 కి.మీ మట్టి రోడ్డు ఉంది. వివిధ పనులపై ఇతర గ్రామాలకు మొగ్దుంపూర్ బీటీరోడ్డు వరకు కాలినడకన వెళ్తున్నారు. ఏర్గాట్‌పల్లి గ్రామానికి మెటల్ రోడ్డు వేసిన బీటీరోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బస్సు సౌకర్యం కూడా కలిగించే అవకాశం లేదని, దీంతో తమకు సమస్యలు తప్పడం లేదని పలువురు పేర్కొంటున్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక రాత్రివేళలో అత్యవసర సమయాల్లో కూడా కనీసం ఆటోలైనా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కరించాలి



ఇతర గ్రామాలకు వెళ్లాల్సివస్తే 28.కి.మీ దూరం మొగ్దుంపూర్ బీటీరోడ్డు వరకు కాలినడన వెళ్లాల్సివస్తుంది. ఏళ్లుగా సమ స్య ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ఎవరూ స్పందించలేదు. కనీసం నూతన ప్రభుత్వమైనా సమస్య పరిష్కరించాలి.

- రవి జీర్ణహల్లి, ఊట్కూర్

బీటీరోడ్డు సౌకర్యం కల్పించాలి..



మా గ్రామం నుంచి మొగ్దుంపూర్ వరకు మెటల్‌రోడ్డు గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో గుంతల్లో నీరుచేరి ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. గతంలో బీటీరోడ్డుకోసం అధికారులు, నాయకులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశాం. ప్రస్తుతం కొత్తగా ఎన్నికై న ప్రభుత్వం, ఎమ్మెల్యేనైనా స్పందించి గ్రామాన్ని బీటీరోడ్డు సౌకర్యం కల్పించాలి.

-మెంబర్ వెంకటప్ప, ఏర్గాట్‌పల్లి, ఊట్కూర్

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

నర్వ: మండలంలోని లక్కర్‌దొడ్డి వద్ద వెలిసిన స్వయంభూ వేంకటేశ్వరస్వామి భక్తుల ఇలవేల్పుగా నిలిచాడని టీటీడీ హిందు ధర్మ ప్రచార సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఉత్తారాపల్లి రామాచారి అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40మంది జంటలచేత సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, తులసి దళార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రహరీ నిర్మాణం, ఆలయ శిఖరం, ధ్యాన మండప నిర్మాణాలకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ఆర్థికసాయం కోసం దరఖాస్తులను జిల్లా కన్వీనర్‌కు నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివన్న, టీటీడీ హిందూ ధర్మ ప్రచార సమితి జిల్లా కన్వీనర్ ఉత్తారాపల్లి రామాచారి, సభ్యులు చంద్రకళారెడ్డి, ఉమారాణి, మండల సభ్యుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

28న బుడగజంగాల సమావేశం

నారాయణపేట రూరల్: బుడగ జంగాల హక్కులపోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 28న నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2గంటలకు పట్టణంలోని అంబేద్కర్ కళామందిరంలో జరుగుతుందని, జిల్లాలోని బుడగ జంగాల సభ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.

మంత్రి రాజనర్సింహా సతీమణి పద్మినికి సన్మానం



మక్తల్: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహా సతీమణి పద్మినికి నారాయణపేట డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి మంగళవారం ఆమె నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. అనంతరం శ్రీపడమటి ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. ఆమె తోపాటు వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి అందిస్తున్న క్రీడాకారులు

నారాయణపేట రూరల్: మినిస్టేడియం పనులు పూర్తిచేయాలని మంగళవారం సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డిని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమణ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణంలో అన్నిరకాలైన సౌకర్యాలతో మినీస్టేడియం, సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, అథ్లెటిక్ కోచ్ జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ధన్వాద: మండలంలోని గున్ముక్లలో కడపరాయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కొనసాగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, నర్సింహులు, సుధాకర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రహీమన్‌ఖాన్, కృష్ణయ్య, సూర్యమోన్‌రెడ్డి పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



నారాయణపేట రూరల్ : ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభు త్వం నిర్వహిస్తున్న వసతి గృహాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని, సన్నబియ్యం పేరుతో అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. పురుగుల అన్నం వడ్డిస్తున్నారని వాపోయారు. కాస్మోటిక్ చార్జీలు పెంచి, స్వీపర్లను ఏర్పాటుచేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



బిజ్వార్‌లో పడిపూజను నిర్వహిస్తున్న భక్తులు

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లోని అంబత్రయ క్షేత్రంలో మంగళవారం ఆదిత్య పరాశ్రీ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో పడిపూజను ఏర్పాటుచేసి అయ్యప్పస్వామి పంచామృతాభిషేకం, అష్టోత్తరం, పడిపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాముగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు రఘువీర్, టీఎన్ బాబు, శంకర్, నర్సింహులు, అనిల్, సిద్దు పాల్గొన్నారు.

వైభవంగా అంజన్న ఉత్సవాలు



కోస్గిలో పల్లకి సేవలో బ్రాహ్మణులు



బిజ్వార్‌లో..

కోస్గి: మండలంలోని తోగాపూర్‌లో నిర్వహించే ఆంజనేయస్వామి ఉత్సవాలు మంగళవారం వైభవంగా కొనసాగాయి. ఈ మేరకు.. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో బ్రాహ్మణులతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి, జయతీర్థచారి, కేషవ చారి, వేదవ్యాస చారి, అరవిందా చారి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండల పరిధిలోని బిజ్వార్‌లో పడమటి ఆంజనేయ స్వామి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు స్వామివారికి పంచామృతాభిషేకం, పల్లకి సేవా తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ పూజారి నర్సింహాచారి, ఆలయ కమిటీ సభ్యులు గోవింద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంచంద్రయ్యగౌడ్, శేఖర్, కృష్ణయ్య, రామాంజనేయులు, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అంజన్న రథోత్సవం

నర్వ: ఊరి బయటి అంజన్న రథోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా స్వామివారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి దర్శించుకుని అనంతరం రథాన్ని లాగారు. ఈ సందర్భంగా రథాన్ని ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ లాగారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని తంగిడిలో ఆంజనేయస్వామి రథోత్సవాన్ని గ్రామస్తులు మంగళవారం సాయంత్రం వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. వివిధ మఠాల పీఠాధిపతులు, మండల ప్రజాప్రతినిధులు, భక్తులు హాజరయ్యారు.



నర్వలో స్వామివారి రథాన్ని లాగుతున్న భక్తులు

ఘనంగా దత్త జయంతి వేడుకలు



జ్ఞాపికను అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



దోలారోహణంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ సద్గురు అవదూత నర్సింహాస్వామి ఆలయంలో మంగళవారం దత్తజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, మహాయజ్ఞం నిర్వహించి స్వామివారికి డోలారోహణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డోలారోహణంలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బ్రాహ్మన్‌వాడీలోని రామాలయంలో శ్రీదత్తత్రేయ స్వామిని బీఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. అదేవిధంగా పట్టణ శివారులోని వీరధర్మజ మాతా మాణికేశ్వర ఆశ్రమంలో దత్త పూర్ణిమ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో విజయ్‌సాగర్, సరాఫ్‌నాగరాజు, సుదర్శన్‌రెడ్డి, కన్న జగదీష్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

28 నుంచి ప్రజాపాలన కార్యక్రమాలు

దామరగిద్ద: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా వివిధ పథకాలను పొందేందుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రజాపాలన పేరుతో షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీరణ చేపట్టనున్నట్లు ఎంపీడీఓ శ్రీదర్ తెలిపారు. లబ్ధిదారులు మహాలక్ష్మి, రైతుబంధు పథకం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకంకోసం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండలంలోని 30 గ్రామ పంచాతీయలో తేదీల వారీగా దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రేత్యక బృందాలను నియమించి టీం లీడర్లుగా తహసీల్దార్, ఎంపీఈఓ, ఎంపీఓ, డీటీ, ఏఈ పీఆర్‌లను నియమించింది. 28న దామరగిద్ద, కాన్‌కుర్తి యల్సాన్‌పల్లి,అయ్యవారిపల్లి గ్రామాల్లో ప్రజాపాలన ఉంటుంది. 29న కంసాన్‌పల్లి, బాపన్‌పల్లి, క్యాతన్‌పల్లి, మొగుల్‌మడ్క, దామరగిద్ద తండా, సుద్దబండ తండా. 30న వితలపూర్, గడిముున్కన్‌పల్లి, అన్నసాగర్, మల్‌రెడ్డిపల్లి, ముస్తాపేట్, లింగారెడ్డిపల్లి.జనవరి 2న మద్దెల్‌బీడ్ లోకూర్తి, సజనాపూర్, వత్తుగుండ్ల, వత్తుగుండ్ల తండా, చాకలోన్‌పల్లి.3న నర్సాపూర్, ఆశన్‌పల్లి, ఉద్మల్‌గిద్ద, దేశాయ్‌పల్లి. 4న కందెన్‌పల్లి, పిడెంపల్లి, గ్రామాల్లో ప్రజా పాలన పేరుతో గామ సభలు నిర్వహించనున్నారు.

రాజీతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎస్‌ఐ కురుమయ్య

నర్వ: లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఎస్‌ఐ కురుమయ్య అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. రాజీతోనే సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 30న జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, భూతగాద, ట్రాఫిక్ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులను రాజీతో పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు అనేవి జీవిత కాలం కొనసాగుతాయని, జీవితంలో వివిధ కేసులతో న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ డబ్బు, సమయం వృథా చేయకుండా రాజీతో పరిష్కరించుకోవాలన్నారు.

ముళ్లపొదలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



పిచ్చిమొక్కల మధ్య కనిపించని ట్రాన్స్‌ఫార్మర్

మాగనూర్: మండల పరిధిలోని ఓబ్లాపూర్‌లో ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ముళ్లపొదలు, తీగల చెట్లతో నిండుకుపోయింది. దీనికి ముఖ్యకారణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలోనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా గ్రామస్తులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, అయిన అధికారులు నిద్రమత్తు వదలడం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలి



డ్రోన్‌తో అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూర్: అధిక దిగుబడుల కోసం రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారించాలని, పేదరిక నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ శరత్, వ్యవసాయాధికారి వినయ్‌కుమార్, ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ అబ్బాస్‌అలీ అన్నారు. మంగళవారం మండలంలోని తిప్డంపల్లిలో వికాసిత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఉచిత వైద్యం, జన్‌ధన్, సురక్ష, కిసాన్‌సమ్మాన్ యోజన, అటల్ పెన్షన్, ఆయుష్మాన్‌భారత్ తదితర పథకాల గురించి ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. డ్రోన్ ద్వారా అత్యాధునిక వ్యవసాయం గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చన్న తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పూజలు



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అమరచింత: పట్టణంలో మంగళవారం బొడ్రాయి మండల పూజా కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనులపండువగా నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో బొడ్రాళ్లను 41 రోజుల కిందట ప్రతిష్ఠించారు. బొడ్రాళ్ల ప్రతిష్ఠాపన జరిగి నేటికి మండలం రోజులు పూర్తి కావడంలో ఆయా వార్డుల్లోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో హోమంతో పాటు కలశపూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కృష్ణా: మండల సరిహద్దులోని బాడియాల్‌లో బుధవారం సాయంత్రం జరిగే మారికాంబ రథోత్సవానికి హాజరుకావాలని మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కర్ణాటకలోని బాడియాల్ గ్రామస్తులు ఆహ్వానం పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామస్తులు గురుప్రసాద్ ఘనాపూర్, సూగప్ప, మల్లికార్జున్, కున్ని శివ తదితరులు ఉన్నారు.